క్లుప్తంగా

ఘనంగా హరేరామ మందిర వార్షికోత్సవం



అభిషేకాలు చేస్తున్న అర్చకులు

శ్రీకాకుళం కల్చరల్: బలగలో హరే రామ మందిరం ద్వితీయ వార్షిక వేడుకలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. అర్చకులు చెరువు నారాయణరావు ఆధ్వర్యంలో సీతా రామచంద్ర లక్ష్మణ, ఆంజనేయస్వామి విగ్రహాలకు అభిషేకాలు, అర్చనలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. సోమవారం ఆయుష్ హోమం, మంగళవారం రథసప్తమి నాడు సామూహిక సూర్యనమస్కారాలు, పాలు పొంగించే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ఘనంగా తెరవే సాహితీ సమ్మేళనం



కవి సమ్మేళనంలో పాల్గొన్న కవులు

శ్రీకాకుళం కల్చరల్: తెలుగు రచయితల వేదిక ఆధ్వర్యంలో 101వ నెల సాహితీ సమ్మేళనం నగరంలోని శాంతినికేతన్ కళాశాలలో ఆదివారం జరిగింది. సంస్థ అధ్యక్ష కార్యదర్శులు ఉత్తరావల్లి నాగేశ్వరరావు, ఆర్.వి.రమణమూర్తి నిర్వహణలో సభ్యులు కవులు, రచయితలు ఆదిత్యుని వైభవంపై కవితలు చదివారు. అనంతరం తెప్పల కృష్ణమూర్తి, జంధ్యాల శరత్‌బాబు, కిమ్మి సంతోష్, రెడ్డి లలిత రెడ్డి పేర్రాజు, బి.జగన్నాథరావులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఇద్ది పాపయ్య, నిక్కు అప్పన్న, తంగి ఎర్రమ్మ, ఐఎన్‌డీ ప్రసాద్, కిల్లాన శ్రీనివాస్, వి.రాజారావు, ముట్నూరు ఉపేంద్రశర్మ, భోగెల ఉమామహేశ్వరరావు, ఎస్.ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

'అరుణ కిరణాలు' ఆవిష్కరణ



ఆడియో, వీడియోలను ఆవిష్కరిస్తున్న మంత్రి, ఎమ్మెల్యే

శ్రీకాకుళం కల్చరల్ : రథసప్తమి సందర్భంగా సినీ గాయకుడు భారతీ రమేష్ సూర్యనారాయణ స్వామిపై గానం చేసిన 'అరుణ కిరణాలు' ఆడియో, వీడియోలను కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, ఎమ్మెల్యే గొండు శంకర్‌లు ఆదివారం ఆవిష్కరించారు. వీటిని బి.కృష్ణవేణి రత్నాకర్ రచించగా, సాలూరు వాసూరావు సంగీతం అందించారు. ఇందులో సూర్యభగవానుడి పాట, భాస్కర గాయత్రీ మంత్రం, భాస్కర మంత్రం ఉంటాయని రమేష్ తెలిపారు.

అగ్ని ప్రమాద బాధితులకు పరామర్శ



కాలిపోయిన ఇంటిని పరిశీలిస్తున్న సాయికుమార్

రణస్థలం: మండలంలోని ఎర్రవరం పంచాయతీ పెద్దయామలపేటలో బోనుల సోములుకు చెందిన పూరిల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా దగ్ధమైంది. విషయం తెలుసుకున్న ఎచ్చెర్ల నియోజకవర్గ వైఎస్సార్ సీపీ నాయకుడు పిన్నింటి సాయికుమార్ శనివారం బాధితులను పరామర్శించారు. పేద కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, నాయకులు చిల్ల వెంకటరెడ్డి, మహంతి పెదరామినాయుడు, ఎంపీటీసీ బోనుల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.


రోడ్డు సమస్య పరిష్కారం



సాక్షి ఎఫెక్ట్...

రోడ్డును బాగు చేసిన దృశ్యం

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): బలగ యూనియన్ బ్యాంక్ సమీపంలో హడ్కో కాలనీ అప్రోచ్ రోడ్డు అస్తవ్యస్తంగా ఉండటంతో ప్రమాదకరంగా రోడ్డు అనే శీర్షికన సాక్షిలో ఇటీవల కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన అధికారులు రోడ్డును బాగుచేశారు. దీంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.



శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాలలో ఆదివారం రాత్రి అలరించిన లేజర్ షో

శోభాయమానం

రథసప్తమి వేడుకలు తొలి రోజు అబ్బురపరిచాయి. ఆదివారం ఉదయం యోగాసనాలు, సాయంత్రం శోభాయాత్ర, రాత్రివేళ సాంస్కృతిక కార్యక్రమాలు నగరవాసులను విశేషంగా అలరించాయి. హెలికాప్టర్ రైడ్, కర్రసాము విన్యాసాలు వంటి కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వేలాది మంది ప్రజలు వేడుకల్లో భాగస్వాములై ప్రత్యక్షంగా వీక్షించారు. ఎక్కడా అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, శ్రీకాకుళం

– శ్రీకాకుళం కల్చరల్/అరసవల్లి/ శ్రీకాకుళం న్యూకాలనీ/ శ్రీకాకుళం/శ్రీకాకుళం క్రైమ్



మెయిమెయి గుర్రం కళాకారుల ప్రదర్శన



కలశాలతో వెళ్తున్న మహిళలు



కోలాట ప్రదర్శన



గిరిజన నృత్యం చేస్తున్న విద్యార్థినులు



విద్యార్థుల విన్యాసాలు



గిరిజన నృత్యాలు



దప్పు కళాకారులు



అలరించిన పులివేషాలు



ఆకట్టుకున్న ఐటీడీఏ శకటం



అరసవల్లి ఆలయ ప్రాంతం ఏరియల్ వ్యూ



శోభాయాత్రలో పాల్గొన్న జనం



యోగాసనాలు వేయిస్తున్న యోగా గురువు రామారావు



ఈడుపు సంగిడీ ఎత్తుతున్న యువకుడు



చిత్రలేఖనం పోటీల విజేతలతో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, తదితరులు



కమాండ్‌కంట్రోల్ రూమ్‌లో ఎస్పీ మహేశ్వరరెడ్డి



దప్పు వాయిస్తున్న కళాకారులు

త్వరలో శ్రీకాకుళం నేపథ్యంలో సినిమా

అరసవల్లి: హర్రర్ కామెడీ జోనర్ సినిమాలకు ఎప్పుడూ డిమాండ్ ఉంటుందని..దెయ్యాల సినిమాలకు మంచి ఓపెనింగ్స్ ఉంటాయని ప్రముఖ సినీ దర్శకుడు డాక్టర్ దుగ్గివలస దివాకర్ అన్నారు. భార్య రత్నమాలతో కలిసి ఆదివారం అరసవల్లి ఆదిత్యున్ని దర్శించుకున్నారు. ఈసందర్భంగా ఆయన 'సాక్షి'తో మాట్లాడుతూ ఇంతవరకు కామెడీ, హర్రర్ సినిమాలు చేశానని, ఇటీవలే హీరోయిన్ రేష్మి ప్రధాన పాత్రలో 'రాణి గారి బంగ్లా' అనే సినిమా చేశానని, ఇప్పుడు మిస్ మాయ (నీవెంటే నేను) అనే సినిమా తీస్తున్నానని చెప్పారు. 1983 బ్యాక్‌డ్రాప్‌లో లవ్ స్టోరీ ఉంటుందని.. శ్రీకాకుళం రూరల్, గార, సాలిహుండం కొండ తదితర ప్రాంతాలు షూటింగ్‌కు అనుకూలమని గుర్తించామన్నారు. త్వరలో మెగా కుటుంబం నుంచి 'ఆటో జానీ' అనే సినిమా తీయనున్నామని చెప్పారు.



ఆదిత్యుని సన్నిధిలో దివాకర్ దంపతులు

ఐఆర్, పీఆర్సీపై నిర్ణయం ప్రకటించాలి

శ్రీకాకుళం న్యూకాలనీ: రాష్ట్రప్రభుత్వం వెంటనే ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన పెండింగ్ బకాయిలతోపాటు ఐఆర్, పీఆర్సీపై వెంటనే నిర్ణయం ప్రకటించాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు ఎస్.వి.రమణమూర్తి డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం117 జీవో సవరణ మెమోద్వారా పాఠశాల విద్య అస్తవ్యస్తమౌతోందని.. ప్రభుత్వం వెంటనే దిద్దుబాటు చర్యలు తీసుకోవాలని కోరారు. శ్రీకాకుళం క్రాంతిభవన్‌లో ఎస్టీయూ సంఘ ముఖ్య నాయకులతో ఆదివారం సమావేశం నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గురుగుబెల్లి రమణతో కలిసి ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాలతో ముఖ్యమంత్రి తక్షణమే సమావేశం నిర్వహించాలని రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సమావేశంలో పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షుడు పి.పురుషోత్తం, జిల్లా కార్యవర్గ సభ్యులు కె.శ్రీనివాసరావు, వసంతకుమారి, సిహెచ్ జగన్, ఎస్.లక్ష్మణరావు, ఎమ్.తేజేశ్వరరావు, జె.రాజేంద్ర ప్రసాద్, పలు మండలశాఖల ప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గురుగుబెల్లి రమణ

విద్యను ప్రైవేటీకరించేందుకు కేంద్రం కుట్ర



ఎస్.కిషోర్ కుమార్

శ్రీకాకుళం న్యూకాలనీ: బడ్జెట్‌లో విద్యారంగానికి కేటాయించిన నిధులను చూస్తుంటే విద్యావ్యవస్థను ప్రైవేటుకు ధారాదత్తం చేయాలనే కుతంత్రానికి కేంద్ర ప్రభుత్వం తెరలేపినట్లు అర్థమౌతోందని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సంపతిరావు కిషోర్‌కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదదల చేశారు. ప్రభుత్వ విద్యారంగం అభివృద్ధి కావాలంటే జీడీపీలో 6శాతం నిధులు కేటాయించాలని కొఠారి కమిషన్ సూచించిందని.. బడ్జెట్లో మాత్రం 2.5 శాతం నిధులు మాత్రమే కేటాయించడం అన్యాయమన్నారు.

తప్పిపోయిన బాలుడు అప్పగింత

శ్రీకాకుళం క్రైమ్ : శోభాయాత్రను వీక్షించేందుకు ఖాజీపేటకు చెందిన వెలమల గౌతమి తన కుమారులతో సూర్యనారాయణస్వామి ఆలయానికి ఆదివారం రాత్రి వచ్చారు. భక్తుల రద్దీ దృష్ట్యా కుమారుడు సిద్దేష్ తప్పిపోయాడు. బాలుడ్ని గుర్తించిన కంట్రోల్ రూమ్ సిబ్బంది వివరాలు తెలుసుకుని మైక్ అనౌన్స్ చేశారు. తల్లి గౌతమి కంట్రోల్ రూమ్ వద్దకు రాగా బాలున్ని అప్పగించడంతో ఆమె పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

పూర్వ విద్యార్థుల కార్యవర్గం ఏర్పాటు

ఎచ్చెర్ల క్యాంపస్: ఎస్ఎంపురం ఏపీ గురుకుల పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆదివారం ఏర్పాటైంది. అధ్యక్షుడిగా ఎస్.జగదీశ్వరరావు, జనరల్ సెక్రటరీగా ఎ.భాస్కరరావు, ట్రెజరర్‌గా జి.శ్యాం సుందరరావు, ఉపాధ్యక్షులుగా వై.రాంబాబు, జె.శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీలుగా డాక్టర్ వి.రమణ, వి.రాజారావులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సమావేశం ఏర్పాటు చేసి పాఠశాల ప్రగతికి తీసుకోవాల్సిన చర్యలు, చేయూతపై చర్చించారు.

అనంతరం ప్రిన్సిపాల్ ఎం.గణస్వామి మాట్లాడుతూ ఈ గురుకులం 1983లో ఏర్పాటు కాగా, ఇక్కడ చదివిన విద్యార్థులు అనేక మంది అత్యున్నత స్థాయిలో ఉన్నారని చెప్పారు. వారి సహకారంతో పాఠశాలలో మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



నూతన కార్యవర్గమిదే

దళితుల అభ్యున్నతికి కృషి

రణస్థలం: దళితుల అభ్యున్నతికి కృషి చేస్తామని ఎచ్చెర్ల మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. ఇటీవల వైఎస్సార్‌సీపీ ఎచ్చెర్ల నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా నేతల కృష్ణ నియమితులైన సందర్భంగా పాతర్లపల్లి ఎస్సీ కాలనీలో కిరణ్‌ను సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని, దళిత వైఎస్సార్‌సీపీ కార్యకర్తలను ఒక తాటిపైకి తీసుకువచ్చి మరలా జగనన్న ప్రభుత్వం వచ్చేలా కార్యాచరణ చేపడతానని చెప్పారు. కార్యక్రమంలో పాతర్లపల్లి నాయకులు మహంతి వెంకటప్పలనాయుడు, మాజీ సర్పంచ్ బుడుమూరు రాముడు, కులపెద్దలు నేతల రాంబాబు, దుక్క నరసమ్మ, మజ్జి దుర్గప్పడు, సింక రాము, చంటి తదితరులు పాల్గొన్నారు.



గొర్లె కిరణ్‌కుమార్‌ను సన్మానిస్తున్న దళిత సంఘ నాయకులు

సత్యసాయి నూతన మందిరం ప్రారంభం

శ్రీకాకుళం కల్చరల్: గార మండలం యాళ్లపేటలో నూతనంగా నిర్మించిన సత్యసాయి త్రినాథస్వామి మందిరాన్ని సత్యసాయి సంస్థల రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.లక్ష్మణరావు ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సూరరామచంద్రరావు, ఆధ్యాత్మిక సమన్వయకర్త ఎస్.అనాదిగుప్త, స్కిల్ డెవలప్‌మెంట్ ఇన్‌చార్జి బోయిన నరసింహమూర్తి, నాగేశ్వరరావు, సతివాడ సర్పంచ్ యాళ్ల నారాయణమూర్తి, యూత్ కో–ఆర్డినేటర్ ఆదినారాయణ కన్వీనర్ దుంగ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



మందిరాన్ని ప్రారంభిస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణరావు

ఉత్సాహంగా క్విజ్ పోటీలు

శ్రీకాకుళం కల్చరల్: పాత శ్రీకాకుళంలోని చిల్డ్రన్స్ లాఫింగ్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం చిన్నారులకు బాలభారతంపై క్విజ్ పోటీలు నిర్వహించారు. విజేతలకు లైన్స్ క్లబ్ మెంటార్ నటుకుల మోహన్ బహుమతులు అందించారు.